# నవభూమి

## తెలంగాణ అనుబంధం

05 నవంబర్,2024 మంగళవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in







### సమాజం అభివృద్ధి చెందాలంటే

# విద్యా వ్యవస్థే కీలకం

- సుబేదారి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధు శ్రీ
- ఘనంగా జరిగిన మీట్ అండ్ గ్రీట్






**హన్మకొండ నవంబర్ 4 నవభూమి బ్యూరో చీఫ్:** హన్మకొండలోని సుబేదారి యూనివర్సిటీ మహిళా కళాశాలలో సోమవారం మీట్ అండ్ గ్రీట్ అనే కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. మధు శ్రీ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థే కీలకం అని అన్నారు. మహిళా కళాశాల విద్యార్థులందరూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులందరి లో నాయకత్వ లక్షణాలు ఉండాలని సూచించారు. మహిళా కళాశాలలోని స్టూడెంట్ పీపుల్ లీడర్స్, కాలేజీ విద్యా వ్యవస్థ గురించి వివరంగా చెప్పి కళాశాలలో కొత్తగా చేరిన పిల్లలందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

### ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంపుపై

# దృష్టి సారించండి

- జాయింట్ వెంచర్స్‌లో వివాదాలు పరిష్కరించి ఆదాయం పెంచండి
- రిసోర్స్ మొబైల్ జేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి
- ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సమస్య పరిష్కరానికి నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 4, నవభూమి ప్రతినిధి-** జాయింట్ వెంచర్స్‌లో వివాదాలు పరిష్కరించి ఆదాయం పెంచండి రిసోర్స్ మొబైల్ జేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. జాయింట్ వెంచర్స్ లో విలువైన ఆస్తులు ఉన్నాయి... ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. కాలుష్యం సమస్య ఉన్న పరిశ్రమల నిర్వాహకులు తాము నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు వెళ్తామని సబ్ కమిటీకి విజ్ఞప్తులు చేశారు. పరిశ్రమల యజమానుల విజ్ఞప్తులు పరిశీలించి వారు ఓ ఆర్ ఆర్ బయట పరిశ్రమలు స్థాపించి ముందుకు వెళ్లేలా సహకరించండి, పరిశ్రమలను ప్రోత్సహించాలని హైదరాబాద్ నగరం లో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారులను సబ్ కమిటీ సభ్యులు ఆదేశించారు. మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా జరుగుతున్న ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియ పై సబ్ కమిటీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంది. ముందుగా కొంత బాగాన్ని వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు గరిష్ట ఆదాయం సమకూరేలా ముందుకు వెళ్లాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ప్లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి

# వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు, లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,లి అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,

జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సంబధిత శాఖల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు,ఈ సోమవారం బయ్యారం మండలం కు చెందిన ధారావత్ శంకర్ తనకు సోలార్ ప్రాజెక్టు కింద పంపు, మోటార్ సెట్ మంజూరు కి దరఖాస్తు చేసినారు,

కేసముద్రం మండల కేంద్రానికి, ఐలన్న కట్టయ్య, వెంకన్న, చెందిన యాదవ సంఘం వారు కమ్యూనిటీ హాల్ నిర్మాణం స్థలం మంజూరు కోసం దరఖాస్తు చేశారు, ఖానాపురంకు చెందిన ముడుపు రాజిరెడ్డి, తన భూమిలోకి అక్రమంగా వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు, మహబూబాబాద్ మండలం పర్వతగిరి కి చెందిన ఆమునురి వెంకన్న తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు, బయ్యారం మండలం బాలాజీ పేటకు చెందిన ధరావత్ లక్ష్మి తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు, డోర్నకల్ మండలం ములకలపల్లి కి చెందిన బండ్ల సూరమ్మ, తన వ్యవసాయ భూమికి నీటి వసతి కొరకు ఎస్సీ కార్పొరేషన్ నుండి సహాయం చేయుటకు దరఖాస్తు చేశారు, అందులో రెవెన్యూ శాఖ 34, వ్యవసాయ శాఖ 4, గ్రామీణ అభివృద్ధి 6, ఉపాధి కల్పన 3, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం ( 73 ) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తులను సంబంధిత విభాగాలకు, శాఖలకు పంపడం జరిగిందని వాటి పరిష్కారం దిశగా వారికి తగు ఆదేశాలు జారీ చేశామని అన్నారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిఏఓ విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వి.సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి. మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లా నాయక్, జిల్లా మైనింగ్ అధికారి ఏ. వేంకటరమణ, మెప్మా పిడి విజయ, ఎంప్లాయ్మెంట్ అధికారిని రజిత, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అన్ని బాగాల అధికారులు పాల్గొన్నారు,

### హాస్టళ్లలో నాసిరకం వస్తువుల కొనుగోలుపై

# విచారణ జరిపిస్తాం

- పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిపారుదల స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క
- పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్షాన్ని నిర్దేశించుకునేందుకు సమావేశం
- గతంలో హాస్టళ్ల కోసం కొనుగోలు చేసిన వస్తువులు సరిగా లేవు

**హైదరాబాద్ / కొత్తగూడెం నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ మొత్తం ఇక్కడ సమావేశం కావటం అభినందనీయం, మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక లక్షాన్ని నిర్దేశించుకునేందుకు ఇక్కడ సమావేశమయ్యాము, ఫలితాలను మెరుగు పరుచుకునేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుం దని పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిపారుదల స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. తాను ఏ శాఖలో ఉన్నా తన మనసు గిరిజన సంక్షేమం మీద ఉంటుందన్నారు. నా ప్రాణం ఆదివాసి, గిరిజనులు, చెంచుల గురించి కొట్టుకుంటుంది వారి సమస్యలను తెలుసుకునేందుకు అచ్చంపేట వంటి ప్రాంతాలకు వెళు తూ ఉంటానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఏండ్లుగా పెండింగ్లో ఉన్న టీచర్ల పదోన్నతులు కల్పించారు,

# డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### -ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్



**కురవి నవంబర్4 నవభూమి:** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ ధన్యవాదాలు తెలుపుతూ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం ఏనాడు దళిత బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 10 నెలల లోపే హాస్టలు విద్యార్థుల డైట్ చార్జీలు పెంచి సుబ్బండ వర్గాలకు న్యాయం చేసిందని తెలిపారు రానున్న రోజుల్లో ఎన్నో మంచి పనులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు.

# పలువురు బీజేపీలో చేరిక



**రామకృష్ణాపూర్ నవంబర్ 04 నవభూమి:** పట్టణంలోని స్థానిక శాంతి నగర్ కు చెందిన రత్నం కిషోర్ కాంగ్రెస్ పార్టీ నుండి,గుండు రాజేష్ బిఆర్ఎస్ పార్టీని విడి శుక్రవారం భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి రాష్ట్ర నాయకులు ఆరుముళ్ళ పోషం పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరినటువంటి కార్యకర్తలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్,బిజెపి సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కళాధర్ రెడ్డి,బిజెపి ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్, బిజెపి మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షురాలు తోట పద్మ, మోత్కూరి దేవేందర్, ఉర్సు నరసయ్య పాల్గొన్నారు.

# అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి అమరేందర్ రెడ్డి నియామకం



**మోమిన్ పేట నవంబర్ 4 నవభూమి ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్ర అఖిలభారత శాంతి సంఘీభావ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి అమరేందర్ రెడ్డి ని నియమించినట్లు అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మోమిన్ పేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా వివిధ పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం ఉన్నందున జాతీయ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి నియమించినట్లు ఆయన తెలిపారు తనపై నమ్మకంతో రాష్ట్ర శాంతి సంఘీభావ సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# విద్యార్థుల కళ్ళలో ఆనందం చూడటానికే..!

- ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచింది
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్లో సంబరాలు
- విద్యార్థినులకు పెరిగిన మెస్ చార్జీలు అందజేసిన ఎమ్మెల్యే
- విద్యార్థినిలతో భోజనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థినీలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** విద్యార్థుల కష్టాలు కళ్ళారా చూశాం.. గత ప్రభుత్వం హయాంలో విద్యారంగంలో ఎన్నో వైఫల్యాలతో నాణ్యమైన విద్య. మంచి భోజనం లభించలేదని, మెస్ చార్జీలు సరిపోక అవస్థల పాలయ్యారని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ వార్జీలను పెంచిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల వసతిగృహంలో విద్యార్థినీలకు పెరిగిన డైట్, కాస్మోటిక్ చార్జీలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి రాత్రి పూట భోజనం చేశారు. రుచికరమైన వంటకాలు ఆరగించిన విద్యార్థులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ 17 సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 2017లో ఏడు సంవత్సరాల తర్వాత పెంచితే కాస్మోటిక్ చార్జీల విష యంలో 2008 తర్వాత అంటే 17 సంవత్సరాల తర్వాత పెంచడం జరిగిందని గుర్తుచేశారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 చార్జీలు ఉండగా ప్రస్తుతం 1330 రూపాయలు అంటే 40 శాతం పెరిగిందని విద్యార్థులకు వివరించారు. 8 నుండి 10వ తరగతి వరకు రూ.1100 ఉన్న వార్జీలు రూ.1540 కి పెంచామని, ఇంటర్ అపైన రూ.1500 ఉన్న చార్జీ రూ.2100 లకు పెరిగిందని అన్నారు. కాస్మోటిక్ చార్జీల్లో కూడా 3 నుండి 7వ తరగతి వరకు 175 రూపాయలు పెంచామని అన్నారు. 8 నుండి 10వ తరగతి వరకు 275 రూపాయలు పెంచినట్లు తెలిపారు. బాలికలకే కాకుండా బాలురకు కూడా కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు వివరించారు. 3వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు 62 రూపాయలు ఉన్న కాస్మోటిక్ చార్జీలు 150 వరకు పెంచామని, 8 నుండి 10వ తరగతి వరకు 62 రూపాయలు ఉన్న చార్జీలను 200 రూపాయలకు పెంచదు. జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో విద్యను నిర్లక్ష్యం చేసిందని, ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ వరకు నిర్లక్ష్యం చేశారని అన్నాడు. కేజీ టూ పీజీ విద్య మిధ్య అయ్యిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు అద్దె కొంపల్లో కాలం గడువుతున్నారని, ఈ పరిస్థితులు గ్రహించి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నారని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీకి 9 సంవత్సరాలు మౌళిక సదుపాయాలు, అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు. గత ప్రభుత్వం యూనివర్సిటీల్లో 60 శాతం పోస్టులు ఖాళీగా పెట్టారని, నియామక ప్రక్రియ చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియావరాలు శరవేగంగా జరుగురున్నాయని వివరించారు. యూనివర్సిటీల్లో 60 శాతం పోస్టులు ఖాళీగా పెట్టారని, నియామక ప్రక్రియ చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియామకాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్, ఖదీర్, బాల్రాజ్ గౌడ్, మాధవులు, పురుషోత్తం రెడ్డి, జాంగారి రవి, లింగారెడ్డి గూడా అశోక్, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సముచిత స్థానం కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీ

- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చిలుముల సుహాసిని రెడ్డి బాధ్యతలు చేపట్టడం అభినందనీయం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్





**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాతో పూల బొకేతో సుహాసిని రెడ్డిని ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు గజినీ వెంకట గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్, కొల్చారం మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ అచ్చన్నపల్లి శ్రీరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి, నాగరాణి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం గౌడ్, సత్యనారాయణ,పహాస్, నాగభూషణం గౌడ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ జనార్దన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పెద్ద శ్రీశైలం, నరేష్ నరస గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ సుధాకర్‌ను సన్మానించిన ఓయూ జేఏసీ నాయకులు

### గిరిజన రైతులకు సేవ చేసే గొప్ప తరుణం

### పాల్గొన్న కంచర్ల గూడ కాంగ్రెస్ నాయకులు





**కురవి నవంబర్ 4 నవభూమి:** ఇటీవల మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఎన్నికైన ఇస్లావత్ సుధాకర్ నాయక్ ను ఓయూ జేఏసీ నేతలు మాలోత్ రవి నాయక్ ఆయన అనుచరులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేత రవి నాయక్ మాట్లాడుతూ గిరిజన రైతులకు చైర్మన్ పదవి ద్వారా సేవ చేసే గొప్ప తరుణం అని కాంగ్రెస్ పార్టీకి నిస్వార్ధంగా సేవలు చేసిన ప్రతి ఒక్కరికి అవకాశం కలుగుతుందని అన్నారు. అనంతరం మిఠాయిలు తిని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చేబెల్లి సురేష్, బస్వ ప్రభాకర్ ,సపావత్ మోతిలాల్, భూక్య బాలాజీ, మాలోత్ గణేష్, బానోత్ దేవుసింగ్ తదితరులు పాల్గొన్నారు

# జిమ్నాస్టిక్స్ పతకాల వేటలో దూసుకుపోతున్న బేబీ ఇష్టారెడ్డి

### అత్యంత చిన్న వయసు పిల్లల్ని మంచి ప్రాక్టీస్ ద్వారా స్వర్ణ విజేతలుగా నిలబెడుతున్న నేషనల్ కోచ్ డా. కె విజయ్ పాల్ రెడ్డి

**హైదరాబాద్ 03, నవంబర్ (నవభూమి):** ఇటీవల నగరంలోని మియాపూర్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్ మీట్ లో అండర్ -10 బాలికల విభాగంలో సీఎఎల్ (9 సంవత్సరాల) సరిత, ఎస్ విట్టల్ రెడ్డి ల కుమార్తె ఇష్టా రెడ్డి పాల్గొని స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకున్నారు. ఇష్టారెడ్డి మియాపూర్ లోని రాష్ట్రస్థాయి మీట్ లో పాల్గొన్న భీమ్ విభాగాలలో గోల్డ్ మెడల్, ఫ్లోర్ విభాగంలో సిల్వర్ సాధించారు. గత మూడేళ్లుగా వివిధ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న ఇస్తా రెడ్డి ఇప్పటికే ఫ్లోర్ విభాగంలో ఒక గోల్డ్, మూడు సిల్వర్ మెడల్స్, టేబుల్ వాల్ట్ విభాగంలో ఒక సిల్వర్ మెడల్, టోటల్ భీమ్ మూడు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని మొత్తం 8 పథకాలతో చక్కని ప్రాక్టీస్ తో, కోచ్ విజయపాల్ రెడ్డి క్రమశిక్షణతో రాటుదేలి విజేతగా నిలిచారు. . తల్లిదండ్రులు సరిత, విట్టల్ రెడ్డి ఈ సందర్భంగా తమ కుమార్తె చిన్న వయసులోనే జిమ్నాస్టిక్స్ లో ఇన్ని బంగారు పతకాల పంట పండించడానికి కారణం చక్కని తర్ఫీదును అందజేసిన జిమ్నాస్టిక్స్ నేషనల్ కోచ్, వి.జే జిమ్నాస్టిక్స్, కోచ్ డా. కె విజయ్ పాల్ రెడ్డి దే అని కోచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించండి

### ■ జిల్లా నాయకులు చంద్రశేఖర్







**కల్వకుర్తి నవంబర్ 04,( నవభూమి ప్రతినిధి):-** వెల్దండ మండల మహిళా సమైక్య కార్యాలయం ముందుమండలంలోని వివిధ గ్రామ సంఘాలలో పనిచేస్తున్న విఓఏ లు ధర్నా కార్యక్రమంలో భాగంగా ఏపియం రాములు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.మా ఈ డిమాండ్లను పై అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ,గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకుగత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సెర్ప్ నుండి ?5000 రూ,,గ్రామ సంఘం నుండి ఇవ్వాల్సిన 3000 రూపాయలు కలిపి మొత్తం ? 8000 గౌరవ వేతనం ఇవ్వాలి.కానీ గ్రామసంఘం నుండి ఇవ్వాల్సిన ?3000 ఇవ్వడం లేదు.గ్రామ సంఘాల నుంచి ఇవ్వాల్సిన ?3,000 గౌరవ వేతనాన్ని వెంటనే ఇవ్వాలి. అదేవిధంగా స్త్రీనిధి రికవరీ మొత్తం వివోఏలు చేస్తున్నప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ గ్రామ సంఘాలకు లకు వెంటనే చెల్లించాలి.గ్రేడింగ్ పేరుతో వివో ఏ లకు వేతనాలు ఇవ్వడం లేదు దీనివల్ల వివో ఏలు ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.గ్రేడింగ్ పద్ధతిని తీసివేసి ప్రతి నెల 1వ తారీఖున వేతనాలు ఇవ్వాలి.ప్రభుత్వ హామీ ప్రకారం 20 వేల వేతనం ఇవ్వాలి,20 లక్షల సాధారణ బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి, గ్రామ సంఘాలలో లాప్టాప్ సౌకర్యం లేక ఉన్న ఫోన్లు సపోర్ట్ చేయక ఆన్లైన్ పనులు చేయలేకపోతున్నాము.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామ సంఘానికి ఒక ట్యాబ్,నెట్ సౌకర్యం కల్పించాలి.ప్రతి మూడు నెలలకు ఒకసారి చేసే వివో ఏ రెన్యువల్ పద్ధతిని తీసివేయాలి,మా డిమాండ్స్ లను అమలు చేయని పక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్,మణిపాల్,మండల కార్యదర్శి వసంత, జహేదా,జ్యోతి,సత్యవతిసునిత,లక్ష్మీ ధన్సింగ్,వివోఏ లుపాల్గొన్నారు

# నిధులు లేవంటూ నిర్లక్ష్యంలో పాలన అధికారులు

### ■ ప్రజా సమస్యలు ప్రజావాణిలో తెలిపిన ప్రయోజనం లేదంటున్న ఎంపీడీవో





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 04 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో కోతులు, కుక్కల సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కోతుల సంఖ్య రోజు రోజుకి విపరీతంగా పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. బడికి వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్యకాలంలో కోతుల ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. ఇండ్లలోకి చొరబడి తిను బాండారాలను ఎత్తుకుపోవడం, మనుషులపై దాడి చేసి గాయపరచడం వంటివి తరచుగా జరుగుతున్నాయి. దీనితో పాటు కుక్కలు కూడా వింత వ్యాధి సోకి వీధుల వెంబట తిరుగుతూ అందరినీ గాయపరుస్తున్నాయి. పలుమార్లు కోతులు, కుక్కల సమస్య పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పాలనాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు . గత వారంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే వారం లోపు పరిష్కరిస్తామని ఎంపీడీవో చెప్పారు. రోజులు గడిచినను ఎలాంటి స్పందన లేకపోవడంతో భీమారం గ్రామ ప్రజలు ఎంపీడీవో ని ప్రజా సమస్యల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎందుకు స్పందించడం లేదని నిలదీయడంతో ఎంపీడీవో మా వద్ద నిధులు లేవని మేము ఏమి చేయలేమని, గత రెండు సంవత్సరాలుగా కేవలం చెత్త తీసుకెళ్లడానికి, మరియు నాళాలు తీయడానికి మాత్రమే నిధులు ఉన్నాయని. కావాలంటే కోతులు, కుక్కలు పట్టే వారి నెంబర్ ఇస్తాను వారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోండని నిర్లక్ష్యపు సలహాలు ఇచ్చారు. దీంతో గ్రామస్తులు కోపంతో ప్రజా సమస్యలు పట్టని పాలనాధికారులు ఎందుకు ఉన్నట్లు అని సమస్యలపై ఏం చేయాలో అర్థం కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు యువకులు కలిసి భీమారంలో రాస్తారోకో, ర్యాలీ లు చేస్తామని ఇక్కడ సమస్యలను అధికారులు ఖాతరు చేయడం లేదని కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తామని ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా మరోసారి ఫిర్యాదు చేస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.రాజ్ కుమార్, జి.సాయి కిరణ్, బి. నరేష్, వి. అరుణ్ కుమార్,కే. రవీందర్,ఎస్ కే.హమముద్దీన్, పి. శ్రీహరి, జి.రవీందర్, ఎన్. రఘు,ఏ.మహేష్,వి. సాయికృష్ణ, ఎన్. శివకుమార్, గ్రామస్తులు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

# కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ■ డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్

**చింతకాని ,నవభూమి, అక్టోబర్ 4:** రాష్ట్రంలోని కార్మికులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఐఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రంలోని కార్మికుల అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకు వచ్చిందని తెలియజేశారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్‌లో ఎగుమతులు, దిగుమతుల స్టాక్ పాయింట్ ఏర్పడనున్న నేపథ్యంలో స్థానికులకు అవకాశం కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. మండలంలోని హమాలి కార్మికులకు న్యాయం జరిగేలా జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పనిచేసే హమాలీ కార్మికులు మాత్రమే కల్పించేందుకు మండల కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఐక్యతతో పనిచేసి సమన్వయంతో వెళ్లాలని సూచించారు

# పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లికి మా ట్రస్ట్ తరపున

# లక్షా 116,రూపాయలు, తులం బంగారు అందిస్తాం:దశరత్ నాయక్

- ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తిగా ఉంది: జర్పుల దశరథ్ నాయక్
- తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థులకు నాణ్యమైన విద్యని ఫ్రీగా అందిస్తాం
- జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభం
- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే,మాజీ జెడ్పిటిసిలు,ప్రజా ప్రతినిధులు
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సబిత,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- నాలుగేళ్లలో నాలుగు కోట్లు ఖర్చు పేదలకు సేవ చేయడమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం- చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్











**కల్వకుర్తి,నవంబర్ 04,(నవభూమి ప్రతినిధి):**-రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాధాకృష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నాయకులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మాజీ జెడ్పిటిసి సభ్యులు విజితా రెడ్డి,మాజీ ఎంపీపీ సివిల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుకుల రాధాకృష్ణ ఫోటోకి నివాళులర్పించి ప్రజ్వల వెలిగించి ఘనంగా ప్రారంభించారు.జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నాలుగేళ్ల క్రితం ఒకరితో మొదలైన సేవ..నేడు వేలాది సంఖ్యకు చేరింది.ఊరు వాడ పల్లె పట్నం అనే తేడా లేకుండా పేద ప్రజలకు ఆపదవస్తే ఆదుకోవడానికి ముందు వరుసలో నిలుస్తుంది.ట్రస్ట్ ప్రారంభమైన నాలుగేళ్లలో నాలుగు కోట్ల రూపాయలతో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరిగిందని ఫస్ట్ చైర్మన్ దసరత్ నాయక్ తెలిపారు.జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఈ పేరు వింటే చాలు పేద ప్రజల గుండెల్లో కొండంత బలం చేకూరుతుంది. తమకు ఆపద వస్తే ఆదుకోవడానికి,తమ కుటుంబానికి కనీసం ధైర్యం చెప్పడానికి ఒక ట్రస్ట్ ఉందనేది పేద ప్రజల ప్రగాఢ నమ్మకం.బడుగు బలహీన వర్గాల కోసం ట్రస్ట్ చేసిన సేవలు అన్ని ఇన్ని కావు. 2019 -2020 సంవత్సరంలో కరోన మహమ్మారి దేశాన్ని గడగడలాడించింది.దీనితో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించి పోవడం జరిగింది. దేశవ్యాప్తంగా పూర్తిగా లాక్ డౌన్ నడుస్తున్న సమయంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రజలకు తాను ఉన్నానని భరోసాను కల్పించింది. కడ్తాల్ మండలంలోని 4200 డ్రైవర్ కుటుంబాలకు 42 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆదుకోవడం జరిగింది.కరోనా పాజిటివ్ అనితెలిసి ఇళ్లలో నుంచి బయటికి రాని సమయంలో తన ప్రాణం సైతం లెక్కచేయకుండావేల మంది పేషెంట్లకు ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నేరుగా పేషంట్ల ఇండ్లలోకివెళ్ళి వారిని పరామర్శించి,వారిలో మనోధైర్యాన్ని నింపారు.ఎంబిబిఎస్ డాక్టర్ల సలహాతో వారికి, వైద్య ఖర్చులకోసం 20 లక్షల రూపాయలుట్రస్టు ఖర్చు చేయడం జరిగింది.కడ్తాల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో మూడు నెలలపాటు రోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా ప్రచార రథం తిరిగి ప్రజలకు కరోనా మహమ్మారిపై అవగాహన కల్పించడం జరిగింది. దీనికిగాను ట్రస్ట్ దాదాపుగా రెండు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.బడుగు బలహీన వర్గాల వారు వైద్యానికి నోచుకోలేని పరిస్థితిని గమనించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వారి కోసం కడ్తాల్ మండల కేంద్రంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో జనరల్ చెకప్ తో పాటు కంటి తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేయడం జరిగింది.అలాగే పోలీస్ సిబ్బంది ఆశ వర్కర్లకు చేస్తున్న సేవలను గుర్తించి వారికి శానిటైజర్ మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.సామాన్యుడికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో దాదాపుగా మూడున్నర లక్షల రూపాయలు ట్రస్ట్ ద్వారా ఖర్చు చేయడం జరిగింది.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతిరోజు పని ఒత్తిడి నుంచి ఒక్కరోజైనా వారికి విముక్తి కల్పించాలని ఉద్దేశంతో ట్రస్ట్ తీసుకున్న నిర్ణయానికి అనేక ప్రశంసలు అందాయి. దీనితోపాటు పండుగల సందర్భాల్లో గ్రామాల్లో నిర్వహించేటువంటి ఆటల పోటీలకు అనేక రకాల కిట్లను ట్రస్ట్ అందించడం జరిగింది.వర్షాకాలం వస్తే చాలు గ్రామీణ ప్రాంతాల్లో పూరి గుడిసెల్లో ఉండే ప్రజలు బెంబేలెత్తిపోతుంటారు పాత ఇళ్లల్లో అధిక వర్షానికి,అకాల వర్షానికి పాత ఇల్లు కుప్పకూలిపోతుంటాయి. అలా ఇల్లు కూలిపోయి రోడ్డునపడ్డ కుటుంబాలను ఆదుకోవడానికి ట్రస్ట్ ముందు వరుసలో నిలబడింది. ఇప్పటికే కడ్తాల్ మండలంలో దాదాపుగా 100 కు పైగా ఇల్లు కూలిపోయిన బాధితులకు ఆర్థిక సాయం అందించడం జరిగింది. దానికి తోడు మండలంలోని ముదివెన్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి గుర్తించి పది లక్షల రూపాయల తో ట్రస్టు ఇల్లు నిర్మాణం చేపట్టింది.అకాల వర్షాలకు పిడుగుపాటుకు గురై పశువులు మేకలు గొర్రెలు చనిపోతే ఆ బాధిత రైతు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించి తానున్నానే భరోసాను కల్పిస్తుంది ట్రస్ట్.మండలంలోని పలు గ్రామపంచాయతీలకు తండాలకు అనేక దేవాలయాల నిర్మాణాల కోసం ఇప్పటివరకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 30 లక్షల రూపాయల విరాళాలను అందించింది దానికి తోడు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కుల సంఘాలకు 20 లక్షలు అందించడం జరిగింది. విద్యా అందరి సమాన హక్కు అని, నిరుపేద విద్యార్థులు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని విద్యార్థులను గుర్తించి వారి విద్యకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తుంది విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చినా ఆర్థిక పరిస్థితి వల్ల అక్కడికి పోలిని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించింది. అలాగే ఆల్ ఇండియాలో స్టేట్ లెవెల్ ర్యాంకులు సంపాదించ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తుంది నిరుపేద కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు సంపాదించిన యువకులకు ట్రస్టు సన్మానించి ప్రోత్సాహకాలు అందిస్తుంది. ఇప్పటివరకు దానికిగాను దాదాపుగా 30 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పాఠశాలలో ప్రార్థన చేసే సమయంలో స్పీకర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గమనించి వారికి స్పీకర్లు ట్రస్టు కొనివ్వడం జరిగింది. నోట్ బుక్స్ లు కొనుక్కో లేని పరిస్థితిలో ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారికి నోట్ బుక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.ఆడపడుచు వివాహానికి 21000 వేల రూపాయలతో పాటు మేనమామ కట్నం కింద ఒక పట్టు చీరను ట్రస్టు ద్వారా అందిస్తుంది. మండలంలోని 24 గ్రామపంచాయతీలో మరణించిన పేద కుటుంబానికి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున దాదాపుగా వేలమంది కుటుంబాలకు గాను కోటి రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.మండల కేంద్రానికి నిత్యం ఏదో ఒక పని మీద వచ్చేటువంటి వివిధ గ్రామపంచాయతీల రైతుల కోసం పేదవారి కోసం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టింది ట్రస్ట్ ఇప్పటికి నిత్య అన్నదాన కార్యక్రమం విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలో అడుగుపెడుతుంది దీనికిగాను ప్రతినెల 1,50,000 రూపాయలు చొప్పున ఖర్చు పెడుతుంది.జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులను దృష్టిలో పెట్టుకొని చలికాలంలో వారికిదుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది.24 గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మూడు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే మండలంలోని అర్హులైనటువంటి లబ్ధిదారుల కోసం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులేని ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఒక లక్ష ఒక 116 రూపాయలు, తులం బంగారు అందిస్తామని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కర్తాల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు జరుపుల దశరథ్ నాయక్ తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికే జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ పనిచేస్తుందని, ఆపద అని వస్తే అన్ని రకాలుగా గెలుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి,మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గంప వెంకటేష్,జర్పుల అనురాధ పత్య నాయక్,మాజీ సర్పంచులు ఎస్ఎల్ఎన్ రెడ్డి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకం వెయ్యకపోతే

## మెదక్ -సంగారెడ్డి ప్రధాన రహదారిని దిగ్బంధం చేస్తాం

## ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండల సంగాయిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ, వరి కోసి 20 రోజులు అవుతున్న, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెయ్యకపోవడం, అకాల వర్షాలు పడడంతో రైతులు చాలా భయాందోళనకు గురవుతూ చాలా అవస్థలు రైతులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు రెండు రోజుల్లో ధాన్యం తూకం వేసి కొనుగోలు చేయకపోతే, సంగారెడ్డి- మెదక్ ప్రధాన రహదారిపై, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ, రోడ్డు దిగ్బంధం, చేసే అవసరం ఉంటుందని, వారు తెలిపారు, కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, రైతులు, దేవయ్య లక్ష్మయ్య భూమయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# దేవులపల్లి రమేశ్‌కు జాతీయ సాహిత్య పురస్కారం



**సిద్దిపేట, నంగునూర్, నవంబర్ 04** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరిగపూడి పూర్ణ చంద్రరావు ఫౌండేషన్, ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి లయన్,ఏ కృష్ణ కుమారి,స్మారక జాతీయ పురస్కారాలు అందజేశారు.సాహిత్య సేవలు అందించినందుకు గాను నంగునూర్ కు చెందిన దేవులపల్లి రమేశ్, ఎంజేపీ గురుకుల పాఠశాల,తెలుగు అతిథి ఉపాధ్యాయుడికి సాహిత్య సేవ పురస్కారం వరించింది. ఈ మేరకు ముఖ్య అతిథులు,హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి,జస్టిస్ రజిని, జస్టిస్ చంద్రకుమార్,నిర్మాత కంఠంనేని రవి శంకర్,డా. బిక్కి కృష్ణ,డా విజయ్ కుమార్, చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు.అనంతరం రమేశ్, మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో సాహిత్య పురస్కారం రావడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రచయిత్రి డా.రాధ కుసుమ,డా. జెల్డి విద్యాధర్,నాళేశ్వరం శంకరం,రామ కోటేశ్వరరావు, రవీంద్ర బాబు, ప్రముఖ టీవి యాంకర్ లు పత్రిక ఎడిటర్ లు జర్నలిస్ట్ లు కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల కేంద్రంలో 10న జరిగే సిపిఎం పార్టీ

# బహిరంగ సభను జయప్రదం చేయండి

■ **సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**



**వీపనగండ్ల నవంబర్ 5 నవభూమి-** సిపిఎం స%శీ%గినేనిపల్లి గ్రామ కమిటీ, బొల్లారం గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సంగినేనిపల్లి, కొర్లకుంట గ్రామాలలో ఈనెల 10,11 తేదీలలో వీపనగండ్ల లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటికి తిరుగుతూ పదో తేదీన జరిగే బహిరంగ సభకు రావాలని పిలుపునిస్తూ, మాస్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, ఈనెల 10వ తేదీన జరిగే పార్టీ మూడవ జిల్లా మహాసభల బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శితమ్మినేని వీరభద్రం మాజీ ఎంపీ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టి సాగర్, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమైకరించే విధానాలపై చర్చ జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను రూపొందించడం జరుగుతుందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య మాజీ సర్పంచ్. మండల నాయకులు ఆర్ మౌలాలి మాజీ సర్పంచ్. నాయకులు ముత్యాలు, రాముడు, వి కృష్ణయ్య, నాగరాజు, తిరుపతయ్య, రంగస్వామి, ఆంజనేయులు, శేఖర్, రవి, ఆంజనేయులు గౌడ్, జంపన్న, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమి కాపాడాలంటూ

# కలెక్టర్‌కు మొర పెట్టుకున్న గ్రామస్తులు

■ **కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న భూమి కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోని. ఆలయ భూమిని కాపాడాలని చేర్యాల గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం పరిధిలోని చేర్యాల గ్రామంలో సర్వే నెంబర్ 440 లో 19 గుంటలు, సర్వే నెంబర్ 441 లో 7 గుంటల భూమిని రికార్డుల ప్రకారం కలదు ఇట్టి భూమి లో ఉన్న మహాదేవుని శివాలయం లో గత కొన్ని దశబ్దాలుగా గ్రామస్తులు పూజలు ఇతర భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆలయం భూమికి అనుకోని ఉన్న పట్టా భూమిలో గత కొన్ని సంవత్సరాల క్రితం వెంచర్ చెసి న ప్రైవేట్ వ్యక్తులు ఇటీవల కాలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆలయం భూమిని చదును చేసి నిర్మాణాలు చేస్తున్నారని వారికీ గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకుల సహకారం, పంచాయతీ సిబ్బంది సహకారం ఉందని. అట్టి విషయం పై గతంలో కంది మండలం తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్థులు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి చేర్యాల గ్రామంలో ఉన్న ఆలయం భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించి ఆలయం భూమి కబ్జా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోని భవిష్యత్తు లో ఆలయ భూములు ఆక్రమణ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జే. అమృతప్ప జె. సాయికుమార్ సి హెచ్ . మల్లేశం జె. రాములు. బి. విష్ణుతో పాటు ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యమివ్వాలి

■ **గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** తెలంగాణ రాష్టంలో లంబాడాల జనాభా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా దక్కాలని, ప్రధానంగా రాజ్యాధికారంలో ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉందని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సోమవారం నాడు సంగారెడ్డి లో గల గిరిజన సంక్షేమ సంఘ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు గిరిజన లంబాడాలను కేవలం ఓటు బ్యాంకు అని వాడుకొని తర్వాత వారిని పట్టించుకోవడం లేదన్నరు గిరిజనులు అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు . జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు గిరిజన లంబాడాలకు సీట్లు కేటాయించాలన్నారు, తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా గిరిజనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గిరిజనులకు మంత్రి పదవి కేటాయించకపోతే త్వరలో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి చేస్తామన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ పాంద్య నాయక్,మాజీ ఉపసర్పంచ్ నాము నాయక్, రూప్ సింగ్, జైసింగ్, రాజు, శీను, బాల్ రాజ్,రంగలాల్, అనిల్, గణేష్, అకేష్, సురేష్ నాయక్ గణేష్ లు పాల్గొన్నారు.

# సిఎంఆర్ అవినీతిలో రికవరీపై జాప్యమెందుకు...? సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం, నవభూమి నవంబర్ 4:** ఖమ్మంజిల్లాలో కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వ్యవహారంలో భారీ అవినీతి చోటు చేసుకుందని తప్పిదాలకు పాల్పడిన రైసు మిల్లు యజమానుల ఆస్తుల రికవరిలో ఎందుకు జాప్యం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రశ్నించారు. గత మూడేళ్లుగా ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సిఎంఆర్ రైస్ -విషయంలో కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని కొందరు అధికారులు ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున లంచాలు పుచ్చుకున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయన్నారు. విజిలెన్స్ దాడుల తర్వాత కొణిజర్ల మండలంలోని ఓ రైస్ -మిల్లుకు రూ. 81 కోట్లు చెల్లించాలని అధికారులు ఆదేశించారని ఆ విషయంలో ఎందుకు గోప్యత ప్రదర్శిస్తున్నారని ప్రసాద్ ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కొందరు అధికారులకు ప్రత్యక్ష భాగస్వామ్యం ఉన్నప్పటికీ బదిలీలతో -సరి పెట్టారని మరి కొందరిపై ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని కొంత ఈ మొత్తం వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. ఈ మొత్తం విషయాన్ని బహిర్గతం చేయాలని సిఎంఆర్ విషయంలో తప్పిదాలకు పాల్పడిన వారి ఆస్తులను జప్తు చేయాలని కోరారు. జప్తు నోటీసు ఇస్తున్నామని స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని జప్తు నోటీసును బహిర్గతం చేసిన అధికారులు తర్వాత పరిణామాలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

# తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే అనిరుధ్ విదేశీ పర్యటన

## పర్యాటక శాఖ మంత్రివర్యులు కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేల లండన్ పర్యటన



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఈనెల 5, 6, 7 తేదీల్లో లండన్ లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో (%ఔవీ%) ఏర్పాటు చేరిన కార్యక్రమంలో పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా టూరిజం శాఖ నేతృత్వంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో లండన్ లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో (%ఔవీ%) తెలంగాణ ప్రభుత్వం తరఫున పాల్గొనేందుకు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు కృష్ణారావు నేతృత్వంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన పలువురు ఎమ్మెల్యే లు, టూరిజం శాఖ అధికారులతో కలిసి ఈరోజు ఉదయం లండన్ పర్యటనకు బయలుదేరడం జరిగింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడం, పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా వారి %ఖఖ% పర్యటన సాగనుంది. ప్రపంచ పర్యాటకులకు తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపద తెలిసేలా పర్యాటక శాఖ అక్కడ ఓ స్టాల్ ని ఏర్పాటు చేయనుంది. ఈ టూరిజం ఎక్స్ పోలో సుమారు 100పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటారు.

# కుల గణన సర్వేలో లంబాడీల మాతృభాషను నమోదు చేయించుకోవాలి

## రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఆదివాసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గోపాల్ నాయక్ పిలుపు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో లంబాడి గిరిజన సోదరులు తమ మాతృభాష అయినటువంటి గోర్ బోలి భాషని నమోదు చేయించుకోవాలని రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఆదివాసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గోపాల్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... సర్వేలో సీరియల్ నెంబర్ 10లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉందని, సిరియల్ నెంబర్ 10 అందులో 4వ నెంబర్ లంబాడి/బంజారా భాష (గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు కచ్చితంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. రాబోయే రోజుల్లో గోర్ బాలిలి లంబాడి/బంజారా మాతృభాష అయిన గోర్ బోలి భాషని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మన మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి/బంజారా భాష గోర్ బోలిని నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. లంబాడి /బంజారా భాష గోర్ బోలినే ప్రాధాన్యతగా ఉంటది కనుక మీ భాష బోర్ఫోలిని ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణకాల అధికారికి మాతృభాష లంబాడి/బంజారా భాష గోర్ బోలి అని స్పష్టంగా తెలిపే రాయించుకోవాలని గోపాల్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** పేదల రాజ్యం కోసం సాగిన మహోతర విప్లవ పోరాటంలో అమరత్వం పొందిన అమరవీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలు లో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) ఆధ్వర్యంలో జిల్లాలోని అనే గ్రామాల్లో సంస్మరణ సభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో ఉన్న అమరుడు రంగదాసు స్థూపంపై జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ జిల్లా సహా కార్యదర్శి కొత్తపల్లి రవి, ముంజు వీరన్న, కే సముద్రం సంయుక్త మండలాల కార్యదర్శియాకయ్య, డివిజన్ నాయకులు పల్లెల పాపారావు, జక్కుల యాకయ్య, ఆవుల కట్టయ్య, సెగ్గం యాకయ్య, కందాల రంగయ్య, నేరెళ్ల బలరాం, బొమ్మగాని ఎల్లయ్య, కొమురయ్యతదితరులు పాల్గొన్నారు,అదేవిధంగా బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బయ్యారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపాలైన కాచన పెల్లి అమరవీరుల స్థూపం నైజాం రజాకార్ల చేతిలో అమరులైన బండ్లకుంట అమరవీరుల స్థూపం పై తుడుం రామయ్య స్తూపాలపై ఉమ్మ గాని సత్యం జక్కుల యాకయ్య పూజలు లచ్చయలు జండాలు ఎగురవేయగా ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) డివిజన్ కార్యదర్శి లిజగ్గన్నలి మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలి మాట్లాడుతూ భూమి కావాలని పని కావాలని ఈ దేశంలో సమ సమాజం ఏర్పాడాలని లక్ష్యంతో భారతదేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందల వేలాదిమంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు వారి ఆశయ సాధనకై నూతన ప్రజాస్వామ్య విప్లవం ముందుకు తీసుకపోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిన బునాలని పిలుపునిచ్చారు అలానే దేశంలో మోడీ ప్రభుత్వం బడా బూర్జువా సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం దేశ ప్రజల సార్వభౌమత్వాన్ని దేశ సర్వ సంపదలను అప్పుల పాలు చేశారని అన్నారు

దేశంలో కులం మతం భాష పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందూ దేశం కోసం కుట్రలు పన్నుతున్నారని అన్నారు దేశ సంపన్నులైన అంబానీ అధానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతూ ప్రజలను పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలకు ప్రజలు భలే పోయే విధంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారురాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల్ని గాలికి వదిలి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఈ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ప్ర జలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం గ్రామ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ గుర్రం పూర్ణ జల్లి వెంకన్నఎస్కే జానీప్రభాకర్ రెడ్డి నారాయణరెడ్డి మేకపోతుల శ్రీను గణేష్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు ఇంకా తొర్రూర్ డివిజన్లోని అనేక గ్రామాలలో అమరుల సంస్మరణ సభ నిర్వహించారు.

# బ్రిటిష్ పాలనలో స్వాతంత్రం కోసం ప్రజలను చైతన్యపరిచేందుకు గ్రంథాలయాల ఏర్పాటు

- గ్రంథాలయాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి







**మెదక్ ప్రతినిధి నవభూమి-** స్వాతంత్ర పోరాటం లో ప్రజలను చైతన్య పరచడం కోసం విద్యావంతులు గ్రంథాలయలను ఏర్పాటు చేశారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలనువిద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవి శ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్ర సాధనకు, స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారన్నారు.గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు.గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలుఅందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,తో పాటు నాయకులు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిని దాసరి హరి చందన



**కౌడిపల్లి (నవభూమి):-** మండలంలోని నగ్సన్ పల్లి వరి కొనుగోలు కేంద్రం వద్ద రాష్ట్ర ఆర్ అండ్ బి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారిని దాసరి హరిచంద్ర అకస్మాత్తుకతనికి చేశారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులతో మాట్లాడారు తూకం వేస్తున్న విధానం పట్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు ట్రాన్స్పోర్ట్ విషయంలో రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని రైతుల నుండి దళారులు ధాన్యం కొనుగోలు విక్రయించకూడదని కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన అనంతరం మూడు రోజుల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు ఆమె వెంట ఆర్డీఓ మైపాల్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ ఐ శ్రీహరి తోపాటు రైతులు ఉన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్ట్‌పై ఎమ్మెల్సీ ధ్వజం

### దేవుళ్లపై ప్రమాణాలు దారి తప్పిన గతి విధానాలు ఆచరణ కానీ హామీలు పనికిమాలిన చేష్టలు చేతగాని ప్రభుత్వం....అరెస్టులకు భయపడేది లేదు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** దేవుళ్లపై ప్రమాణాలు చేసి గతి తప్పిన విధానాలతో, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, వాటి నుండి తప్పించుకోవడానికి తమ బిల్లుల కోసం ఈ పోరాడుతున్న మాజీ సర్పంచుల అరెస్టును ఖండిస్తున్నానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ధ్వజమెత్తారు. మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. ఏడాదిగా పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ అరెస్టుల పర్వమే కొనసాగుతోంది. పోలీసులతో సమస్యను అణగదొక్కాలని చూస్తున్నారు. సమస్యలు గాలికి వదిలి సీఎం, మంత్రులు ఊరేగుతున్నారు సర్పంచుల కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి వచ్చింది. శాంతియుత నిరసనలకు పిలుపునిస్తే అరెస్ట్‌లు ఎందుకు అరెస్ట్ చేసినవారిని వెంటనే విడుదల చేయాలి

## పుట్టుచీర (శారి ఫంక్షన్) హాజరైన అభిమన్యు రెడ్డి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ భాస్కర గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో దేవునిపల్లి గ్రామానికి చెందిన చేగురి సురేందర్ గౌడ్ కుతుర్ల పుట్టుచీర (షారి ఫంక్షన్) శుభకార్యానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

- నవంబర్ 5 నుండి నవంబర్ 20 వరకు
- ఆన్లైన్‌లో దరఖాస్తుల సమర్పణ
- ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ.. జనవరి 1 నుండి జనవరి 20 వరకు
- కంప్యూటర్ ఆధారిత పరీక్షలు
- మరింత సమాచారం కోసం-విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్

**మహబూబాబాద్ టౌన్ నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం టెట్ (%ఋఝఎష్ట్రవతీ జుశ్రీఅస్త్రఅఎఅశ్రీఃఎ ఎవర్%) నిర్వహణ పట్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ పాఠశాల విద్యా శాఖ 2024 విద్యా సంవత్సరానికి టెట్ నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసింది.

ఈ నోటిఫికేషన్ ప్రకారం, అభ్యర్థులు నవంబర్ 5 నుండి నవంబర్ 20 వరకు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. అభ్యర్థులు అర్హతా ప్రమాణాలను మరియు నిబంధనలను పాఠశాల విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

**పరీక్ష తేదీలు మరియు విధానం:**

వచ్చే సంవత్సరం జనవరి 1 నుండి జనవరి 20 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించబడతాయని అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడతాయి.

**దరఖాస్తు ప్రక్రియ:**

దరఖాస్తు ప్రక్రియను పూర్తిగా డిజిటల్ చేయడం ద్వారా, అభ్యర్థులకు సులభంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. అభ్యర్థులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా అభ్యర్థులు సరైన సమాచారాన్ని నమోదు చేయడం చాలా ముఖ్యం

**టెట్ పరీక్ష ప్రాముఖ్యత:**

టెట్ పరీక్ష ద్వారా ఉపాధ్యాయులుగా నియమించబడే వారికి విద్యా రంగంలో నైపుణ్యం ఉన్నట్లు నిర్ధారిస్తారు. ఈ పరీక్ష అనేక మంది అభ్యర్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి సహకరిస్తుంది. ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో అభ్యర్థులు టెట్ పరీక్షలో పాల్గొని తమ కలల ఉద్యోగం సాధించడానికి ప్రయత్నిస్తారు.

తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. టెట్ పరీక్షకు సంబంధించి మరింత సమాచారం కోసం అభ్యర్థులు పాఠశాల విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలతో రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాలను ఆశిస్తూ ఎదురుచూస్తున్న అభ్యర్థులకు కొత్త అవకాశాలు వెలుగు చూశాయి

# కంచర్ల గూడెం తండాలో దొంగల బీభత్సం

- 9 తులాల బంగారు, 40 తులాల వెండి ఆభరణాలు అపహరణ.
- 90 వేల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు.
- డయల్ 100కు ఫోన్ చేసిన బాధితులు.
- రంగంలోకి క్లూస్ టీం... సేకరించిన ఫింగర్ ప్రింట్స్.
- ఘటన స్థలానికి నేడు డాగ్ స్క్వాడ్

**కురవి నవంబర్4 నవభూమి:** కంచర్ల గూడెం తండాలో దొంగలు బీభత్సవం సృష్టించారు. బాధితులు తేజావత్ కిషన్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి పని నిమిత్తం తేజ వద్దు కిషన్ ఇంటి నుండి ఉదయం 10 గంటల సమయం ప్రాంతంలో బయటకి వెళ్లిన క్రమంలో సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి ఇంటికి రాగా తలుపులు గడియ పగలగొట్టి , బీరువా తాళాలను ధ్వంసం చేసినట్లు ఇంటి యజమాని కిషన్ గమనించాడని తన ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తులంబావు నల్లపూసల గొలుసు, మూడు తులాల నెక్లెస్, తులం చెవి కమ్మలు, అర తులం ఉంగరం, అర తులం చెంప చేరాలు, రెండున్నర తులాల బ్రాస్లెట్,40 తులాల వెండి పట్టీలు, తులాల బంగారు ఆభరణాలతో పాటు 90 వేల నగదును గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు తెలుసుకొని డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రంగంలోకి దిగిన ఫింగర్ ప్రింట్స్ క్లూస్ టీం 20 అనుమానిత ఫింగర్ ప్రింట్స్ శాంపిల్సను సేకరించినట్లు బాధితులు తెలిపారు నేడు ఘటన స్థలానికి డాగ్ స్క్వాడ్ వస్తున్నట్లు తెలిపారు. తాము కష్టపడి సంపాదించిన సొమ్మంతా దొంగలు ఎత్తుకెళ్లారని బాధితులు లబోదిబోమంటున్నారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఏడాది కాలంగా బిల్లులు అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు

- సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా ..?
- షాద్‌నగర్‌లో మాజీ సర్పంచుల అరెస్ట్
- పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు కిషన్ నగర్ గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్, చిలకమర్రి గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్ రెడ్డి, కొండన్నగూడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ యాదవ్, కమ్మదనం గ్రామానికి చెందిన నర్సింలు, వెంకన్నగూడ గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాయక్, భీమారం గ్రామానికి చెందిన రాములు నాయక్, కందివనం గ్రామానికి చెందిన శివజ్యోతి, రాసుమల్లెగూడెంకు చెందిన మాధవి రంగయ్యలు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని నేడు సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో షాద్ నగర్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సంధర్భంగా మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని వారు నిలదీశారు. సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతున్నదని, పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని ప్రభుత్వం చూస్తున్నదని మండిపడ్డారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమాననికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన సర్పంచ్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గెలిపిస్తే సేవ చేస్తా... పొనకల్ సర్పంచ్ అభ్యర్థి గంగన్న యాదవ్




**జన్నారం, నవభూమి:-** పొనకల్ సర్పంచ్ గా తనను గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని పొనకల్ సర్పంచ్ అభ్యర్థి బినవేణి గంగన్న యాదవ్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ పొనకల్ సర్పంచ్ బీసీ రిజర్వేషన్ వస్తే తప్పకుండ పోటీలో ఉంటానని ఇప్పటికే పొనకల్ 03వ వార్డు సభ్యుడు గా ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందని అన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీచేసి పొనకల్ గ్రామ ప్రజల ఆశీర్వాద%శీ%తో తప్పకుండ విజయం సాధిస్తానని గంగన్న యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# మాజీ సర్పంచ్ సీతారాం నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలోనీ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫరూఖ్ నగర్ మండలం కొంగగుడా తండాకు చెందిన మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

# శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. లక్షా1,116 విరాళం

## ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత సోమిరెడ్డి నరేందర్ రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** మొగిలిగిద్ద గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన మధురాపూర్ గ్రామ నివాసి ప్రముఖ రియల్ వ్యాపారవేత్త సోమిరెడ్డి నరేందర్ రెడ్డి 1,01,116 విరాళం అందజేశారు. వారికి వారి కుటుంబానికి గ్రామస్తులు కక్కునూరు వెంకటేష్ గుప్తా, అనుమారీ వెంకటయ్య తదితరులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# దేశం మొత్తం రైతుపై ఆధారపడింది

- రైతుకు అండగా నిలబడదాం
- పారదర్శకంగా పత్తి కొనుగోళ్ళు జరగాలి
- పత్తి కొనుగోళ్ళలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** యావత్ భారత దేశం మొత్తం రైతు పై ఆధార పడిందని, అలాంటి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ప్రభుత్వ రంగ సంస్థల ఛైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నాగర్ పరిధిలోని చిలకమర్రి శివారులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్ నగర్ ప్రాంతంలో వర్షాల కారణంగా పత్తి సాగు కాస్త ఇబ్బందికరంగా మారిందన్నారు. పత్తి కొనుగోలు కోసం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ముందుకు పోతున్నట్లు తెలిపారు. సీసీఐ కేంద్రాల్లో తేమ శాతం మీదుగా పత్తి కొనుగోలు ఉంటుందని, రైతులు ఈ విషయాన్నీ అర్థం చేసుకోవాలని కోరారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోళ్లు జరగాలని, పత్తి లో తేమ శాతం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తెలంగాణా లో రైతు ప్రభుత్వం నడుస్తుందని , రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు తాను ఒక రైతునని ఈ సంధర్బంగా గుర్తు చేశారు. రైతుల నుండి పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని, చిన్న చిన్న టెక్నికల్ సమస్యలు ఉన్నా రైతులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బీసీ ఎమ్మెల్యేలు, నేతలు

- కుల గణన నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సహచర ఎమ్మెల్యేలు,బీసీ నేతలు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునే క్రమంలో భాగంగా ఈ నెల ఆరవ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన చేపట్టేందుకు సిద్ధమైన నేపథ్యంలో ఎమ్మెల్యేలు, బీసీ నేత ఆర్ కృష్ణయ్య గారు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. కుల గణనతో వెనుకబడిన తరగతుల వారి కోసం ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు కలుగుతుందని నేతలు పేర్కొన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన కానీ వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాల్లో మార్పు మాత్రం రాలేదని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ గారు తెలంగాణ లో కుల గణన చేసి వెనుక బడిన తరగతుల వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రేపు బోయినపల్లిలోని గాంధీ ఐడియాజి సెంటర్లో రాహుల్ గాంధీ గారు కుల గణన నేపథ్యంలో మేధావులు, విద్యార్థి సంఘాలు, వివిధ కుల సంఘాలతో సమావేశం అవుతున్న సభను విజయవంతం చేయాలని మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు పిలుపునిచ్చారులి. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్ ,దానం నాగేందర్, కాలే యాదయ్య ,బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ గౌడ్,రాష్ట్ర స్థాయి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ దిలీప్ కుమార్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ఉద్యమ కారుల ఐక్యత కోసం ఈ నెల 5 వ తేదీ మంగళ వారం నాడు ఉదయం 11 గంటలకు షాద్ నగర్ "రెడ్డి సేవా భవన్ కమ్యూనిటీ హాలు" నందు ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, ఈ సమ్మేళనాన్ని ఉద్యమ కారులు విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం దిలీప్ కుమార్ కోరారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల ఉద్యమ కారులు పార్టీలకతీతంగా హాజరు కావాలని, ఎలాంటి భేషజాలకు పోకుండా అందరం ఆత్మీయంగా కలుసుకొని మన మంచి ,చెడులు మాట్లాడుకొని భవిషత్ కార్యాచరణ రూపొందించుకోవాలని , కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలయ్యేల కృషి చేద్దామని కోరారు.

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**టేకులపల్లి నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల స్మారక సభలు జరుపుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రం టేకులపల్లిలోని కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద మండల నాయకులు పంతులు అధ్యక్షతన పార్టీ టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి జెండా ఆవిష్కరించారు. డివిజన్ నాయకులు జరుపుల సుందర్, వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ మనదేశంలో భూస్వాములు, పెట్టుబడిదారులు పోవాలని, పేదల రాజ్యం రావాలని వారు అన్నారు. వడ్డీ నాగులకు వ్యతిరేకంగా, పేద ప్రజలకు అండగా నిలబడి పోడు భూములు కొట్టించారని, పోడు భూములకు పట్టాలు కొరకు ఎన్నో పోరాటాలు చేసి, పట్టాలు సాధించుకున్న ఘనమైన చరిత్ర అమరవీరులదని వారు అన్నారు. ప్రతి గ్రామంలో విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, రోడ్లు, అన్ని రకాల సౌకర్యాలు కావాలని ఎన్నో పోరాటాలు చేశారని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరల కోసం అనేక పోరాటాలు చేశారని వారు కొనియాడారు.నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద విష సంస్కృతిని ప్రతి పల్లెటూర్లో ప్రవేశించే విధంగా సామ్రాజ్యవాదులకు మద్దతుగా ఉంటున్నారని, కార్మిక, కర్షక, రైతు చట్టాలను తుంగలో తొక్కి, కొత్త చట్టాలు ఏర్పాటు చేసి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెట్టే వ్యవహారం చేస్తుందని విమర్శించారు. అశ్లీల సినిమాలకు అనుమతులిచ్చి, మద్యం లైసెన్స్ లు ఇచ్చి యువతరాన్ని చెడగొడుతున్నారని వారు ఆవేదన చెందారు. ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అమరవీరుల ఆశయ సాధన కోసం కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు, యువతి యువకులు పోరాడడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏనుటి నాగయ్య, బానోత్ లింగ, పాల్త్య సీతారాములు, కాశీరాం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ మున్సిపాలిటీ 9వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న , కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది..

## నిరుపేద కుటుంబానికి జర్నలిస్టు రమణగౌడ్ ఆర్థిక సహాయం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కేశంపేట మండల కేంద్రానికి చెందిన జూలపల్లి సుగుణమ్మ అకాల మరణం చెందింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ 5000/- రూపాయలు అందజేసి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జూలపల్లి అనసూయ, రొయ్యల అంజయ్య, జులపల్లి అంజయ్య, మంచే వెంకటయ్య, బైకని శేఖర్, కుక్కల యాదయ్య, భోగ దశరత్, చాపల కృష్ణయ్య, ఈరమోని రమేష్, జులపల్లి నారాయణ, జాలపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ మున్సిపాలిటీ 9వ వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి 10.0 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ గారు, మున్సిపల్ కమిషనర్ వెంకన్న గారు, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి (చింటు), కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య,మహమ్మద్ అలీ ఖాన్ (బాబర్),బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, చెంది తిరుపతి రెడ్డి,బస్వం అప్ప , ముబారల్ అలీ ఖాన్ , కొప్పునూరి ప్రవీణ్ ,బచ్చలి నరేష్,చెన్నప్ప, సందీప్ , రాము , వార్డు ఇంఛార్జి మధవులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ కుంటకు అలుపే లేదు, విరాళాలు ఆగుడే లేదు

- నవీన్ రెడ్డి దాతృత్వం...లక్ష రూపాయల విరాళం
- అది గుడైన, బడైనా నేను మాత్రం ప్రజల వెంటే
- డబ్బులు వస్తాయి పోతాయి కానీ ప్రజల గుండెల్లో స్థానం మాత్రం పదిలం
- కార్తీక మాసంలో దానం కోటి జన్మల పుణ్యఫలం
- ఫరూక్‌నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** సంపాదించిన డబ్బునంత ఇనుప పెట్టెలో దాచి పెట్టుకునే వాళ్ళనే చూసాం కానీ అన్నా మీ అవసరం ఉంది అని అడగ్గానే లక్షల్లో విరాళం ఇస్తున్న ఏకైక వ్యక్తి, షాద్ నగర్ నియోజక వర్గానికే మణి మాణిక్యం లాంటి వ్యక్తి మా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అని జానంపేట ప్రజలు అత్యంత సంతోష పడుతున్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి లక్ష రూపాయల విరాళం తో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ మహోత్సవంలో జరుగు పూజాదికాల ఖర్చులు కూడా భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ పిల్లి శేఖర్, గంధం ఆనంద్,బిక్ష పతి, చెరుకు శివ, లక్ష్మి నరసింహ, మెడిగ వీరేష్, కుడుముల శివ, ఎన్. మహేష్, సుశాంత్, శివరాజ్, వెంకటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

- ఐటీడీఏ పీఓ కుష్బు గుప్తా





**నవభూమీ న్యూస్ వాంకిడి నవంబర్ 04:2024-** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా అన్నారు.సోమవారం మధ్యాహ్నం 3గంటలకు వాంకిడి మండలంలోని బాలికలు ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల అటెండెన్స్ మరియు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని మరియు గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు అన్నారు ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.. ఏమైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియజేయాలనీ అన్నారు.

వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలన్నారు.అనంతరం మంచిర్యాల జిల్లాలో చికిత్స పొందుతూన విద్యార్థుల ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాజిపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- "టీ వరల్డ్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్
- హాజిపల్లి నుండి షాద్ నగర్ వరకు బీటి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణ కేంద్రానికి అత్యంత చేరువలో ఉన్న హాజీపల్లి గ్రామానికి బీటి రోడ్ సౌకర్యాన్ని జనవరి వరకు కల్పిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం హాజీ పల్లి గ్రామ శివారులో టీ వరల్డ్ ను ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ వరల్డ్ యజమాని వెంకటేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ కు స్థానిక కాంగ్రెస్ నేత మాజీ ఉపసర్పంచ్ సింగారం సుదర్శన్ ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్ గ్రామ రోడ్డు సమస్యపై ఎమ్మెల్యేతో మాట్లాడగా ఆయన స్పందిస్తూ జనవరి వరకు పనులు ప్రారంభమవుతాయని సూచనప్రాయంగా ఎమ్మెల్యే తెలిపారు. టీ వరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మధురపురం మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగారం సుదర్శన్, యువ నాయకులు లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టి వరల్డ్ ముందర ఉన్న పాన్ షాప్ ను మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

# మాజీ సర్పంచుల అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నాను

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : ఏడాది కాలంగా అడిగిన పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవటంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, పెండింగ్ బిల్లులని వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయటం సరికాదు. శాంతియుత నిరసనని పోలీసులతో అణగదొక్కడం దుర్మార్గం. షాద్ నగర్ నియోజకవర్గ మరియు రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మాజీ సర్పంచులని వెంటనే విడుదల చెయ్యాలి, అలాగే వారికీ రావాల్సిన పెండింగ్ బిల్లులని కూడ జాప్యం లేకుండా విడుదల చెయ్యాలి.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్‌గా మహేష్ మాల



షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు సంబంధించి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో బాగంగా మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల ను ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ గా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత ను అప్పగించిన ఎస్సి వర్గీకరణ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ మంత్రి నరసింహయ్య, కన్వీనర్ జి చెన్నయ్యలకు మహేష్ మాల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచ పోలియో దినోత్సవ అవగాహన



హైదరాబాద్, సెప్టెంబర్, 4, నవభూమి ప్రతినిధి- టీకా ద్వారా నివారించగల వ్యాధికి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాల్సి వుంది-లి లిడాక్టర్ శ్రీకాంత్, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, కిడ్స్ కేర్ క్లినిక్, హైదరాబాద్‌లి లిహైదరాబాద్, 4 నవంబర్ 2024:లి భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయట పడిన పోలియో కేసు నేపథ్యంలో, పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలా అవసరం. పోలియో,తీవ్రమైన వైరల్ అంటువ్యాధి. ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఇది కోలుకోలేని పక్షవాతం కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీస్తుంది.

దశాబ్దాలుగా పురోగతి ఉన్నప్పటికీ, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మాత్రం మిగిలిపోయింది, ముఖ్యంగా పోలియో రహిత భారతదేశం వంటి దేశాలలో ఇది మరలా రాకుండా నివారించడానికి అప్రమత్తంగా ఉండాలి.

# రూ.75 లక్షలతో మరో క్లాక్ టవర్

హైదరాబాద్-నవభూమి: నగరంలో మరో క్లాక్ టవర్ కనువిందు చేయబోతోంది. చాదర్‌ఘాట్ పరిధిలోని అజంపురాలో కొత్తగా క్లాక్ టవర్‌ను నిర్మాణపనులు చేపట్టారు. దాదాపు నిర్మాణ పనులు పూర్తై ఈ నెలలోనే ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ ఏఈ మల్లికార్జున్ తెలిపారు.30 ఫీట్ల ఎత్తులో నాలుగు వైపులా గడియారం ఉంటుంది. చుట్టుపక్కల లైట్లు.. టవర్ చుట్టూ అహ్లాదకర వాతావరణం ఉండేందుకు గడ్డితోపాటు మొక్కలు నాటనున్నారు. నాలుగు వైపులా మార్గం ఒకవైపు చాదర్‌ఘాట్, డబీర్ పురా, యాకత్‌పురా, అజంపురా వైపు వెళ్తుంది. క్లాక్ టవర్ ఏర్పాటుకు రూ. 75 లక్షలు కేటాయించారని ఏఈ మల్లికార్జున్ తెలిపారు.

# సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

- హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి
- సహకార సంఘం భవనం వద్ద మొక్కలు నాటిన మెదక్ ఎంపీ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి












కౌడిపల్లి (నవభూమి):- మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు సమీపాన నూతనంగా రూ.54 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మీ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ కరుణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,తాలుకా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ,ఏ డి ఏ పుణ్యవతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ ఆంజనేయులు ఆర్ఐ శ్రీహరి ,ఏవో స్వప్న, ఏ ఈ కోటేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కాజీపేట రాకేష్, నాయకులు బాన్సువాడ మహిపాల్ రెడ్డి,ఎల్లం ,గుంజరి ప్రవీణ్ కుమార్, వీరయ్య, పోలా నవీన్ కుమార్, మాజీ సి డి స చైర్మన్ దుర్గారెడ్డి,సొసైటీ సీఈవో దుర్గ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ షిఫ్టింగ్ పద్ధతుల్లో మాకొద్దు కళాశాల చదువులు

- కౌడిపల్లిలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహతో మొరపెట్టుకున్న కళాశాల విద్యార్థిని విద్యార్థులు





కౌడిపల్లి (నవభూమి):- షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాల చదువులు మాకొద్దు అంటూ కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాన్వాయ్ కౌడిపల్లికి వచ్చేసరికి వందలాది మంది విద్యార్థులు నేషనల్ హైవే పైకి వచ్చి మంత్రికి వినబడేలా నినాదాలు చేశారు. దీంతో కాన్వాయ్ ని ఆపి కారు దిగి మంత్రి విద్యార్థుల వద్దకే వెళ్లారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌడిపల్లి కి డిగ్రీ కళాశాల మంజూరైన విషయం మంచిదే సార్... కాగా మా జూనియర్ కళాశాలలోనే ప్రస్తుతానికి 343 మంది విద్యార్థులు ఇప్పటికే తరగతి గదుల కొరతతో ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నాం. మళ్లీ డిగ్రీ కళాశాలను సైతం మా కళాశాలలో నడిపిస్తారంటా... డిగ్రీ కళాశాల నడిపిస్తే షిఫ్టింగ్ పద్ధతుల్లో నడిపించాల్సి వస్తుంది. షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాలలు నిర్వహిస్తే అటు డిగ్రీ ఏమో కానీ ఇటు మా చదువులకు మాత్రం ఆటంకం జరుగుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున దయచేసి డిగ్రీ కళాశాలను వేరొక చోటకు మార్చాలంటూ మంత్రికి విద్యార్థులు మొరపెట్టుకుని మెమోరాండాలని అందజేశారు. డిగ్రీ కళాశాల నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సార్ బిల్డింగ్ ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మమ్మల్ని ఇబ్బందికి గురి చేయడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నించారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టడంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ సార్ పాత్ర ఉందని విద్యార్థులు మంత్రితో మొరపెట్టుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి ఆందోళన చెందాల్సిన పనిలేదని మీ కళాశాల భవనంలోనే జూనియర్ కళాశాల విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని అనవసరంగా ఆందోళన చెందాల్సిన పనిలేదని వారికి సర్దుజెప్పారు. దీంతో విద్యార్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, కళాశాల సిబ్బంది సురేందర్ రెడ్డి, దుర్గయ్య లతోపాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవితంలో మనతో నడిచేది పుస్తకాలే

- **సమాజంలో మార్పు రావాలన్న పుస్తకం తోనే సాధ్యం**
- **సమాజంలో ప్రధాన పాత్ర పోషించేది గ్రంథాలయలే**
- **రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**మెదక్ ప్రతినిధి నవభూమి** సమాజాన్ని చైతన్య పరచాలి సమాజంలో మార్పు తీసుకురావాలంటే గ్రంధాలయలే అని ఇంత ప్రధాన పాత్ర పోషించిన లైబ్రరీకి స్ఫూర్తినిచ్చింది సమాజాన్ని చైతన్య పరిచేదిశగా ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంధాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ,ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర గ్రంధాలయల చైర్మన్ రియాజ్, మెమెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరంపుష్పగుచ్చాల తో శాలువాలతో మంత్రివర్యులు, శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహమాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికివిద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది గ్రంథాలయ లేనని అన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని ప్రతి వ్యక్తి అమ్మాయిలే గాని అబ్బాయిలు గాని, జీవితంలో మిమ్మల్ని ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్ఫోన్లకు బానిసలు అయ్యి పుస్తకాలు చదివేవారు కనపడటం లేదని, ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యానని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటు న్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావన నాలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందని చెప్పారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ పుత్రుడు కావాలనదే నా తపన అని లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ ,బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలి అని అన్నారు.

రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే నా భవిష్యత్తు నా కుటుంబం నా పిల్లల భవిష్యత్తు రాబోవు ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతి లో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు. అలాంటి మార్పుకు పునాది పుస్తకం అని చెప్పారు. సి ఎస్ ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మన లైబ్రరీలో చదువుకోవడానికిఉంచుతున్నామన్నారు మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మన పిల్లలకు తెలియపరచాలన్నారు ఐదు శాతం లిటరసీ అంటే ఏ పరిస్థితుల్లో ఉన్నాం అనే విషయాన్ని కొస్తే, ఈ అంశంలో మార్పు సత్తరించుకోవాలన్నారు. ధర్మం, న్యాయం, తిరుగుబాటు చేసే శక్తి ఉండే మనలో ఆనాటి రాచరిక వ్యవస్థ ఏ రాజైన ఎవరైనా ప్రజాస్వామ్య ప్రజలను గొంతు నొక్కే పరిస్థితి చేస్తే కచ్చితంగా సమాజంలోతిరుగుబాటు బయటికి వస్తుందన్నారు. లైబ్రరీ ఏర్పాటు కు జర్నలిస్టు ప్రధాన పాత్ర పోషించారు అని పేర్కొన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ,మన తెలంగాణ ఉద్యమం ప్రాంత ప్రీతి, భాషా ప్రీతి, దేశ ప్రీతి సిద్ధాంత రూపంలో మార్చుకుని సమాజాన్ని ముందుకు నడిపించేది ధర్మాన్ని, విప్లవాన్ని 10% తిరుగుబాటుతనాన్ని సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించెదని . ప్రస్తుత సమాజంలో 10% అనేది తగ్గుతుందని ఆందోళన ఎందుకంటే మనలో స్వార్థం పెరుగుతుంది సమాజంలో అవసరాలు మారుతున్న ఆలోచన విధానం సమాజ మార్పులు భావజాలాలు సభవాన్ని సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు.

గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు







రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, తో పాటు గ్రంధాలయ కార్యదర్శి వంశీ కృష్ణ, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏది నీ కోసం ?



**భూ**మి మీద నిలుచున్నావని
ఈ నేల నాదంటావా...........?
అంటే.... భూదేవి నవ్వేనని
ఆటవెలదులతో ఈటెలను
ప్రయోగించిన వేమన సూక్తి
మరచినట్టే......................
రోజులు బాగున్నాయని ఎప్పుడూ టైం
నాదేనంటావా..
అంటే..... కాలం గిర్రున తిరిగి
యవ్వనం కరిగి వృద్ధాప్యానికి
చేరుతావనే సంగతిని
పట్టించుకోనట్టే.....................
నేను పేరు మోసిన పదవీలంకృతున్ని అంటావా..?
అంటే.... పదవి దిగిన తర్వాత పదిమంది స్నేహితులు కూడా
నీ దరిచేరరనే విషయం తెలుసుకోనట్టే...................
నేను గొప్ప అధికారిని బలవంతున్ని అంటావా....?
అంటే..... మదం తగ్గి నీరసించిన ఏనుగుని సైతం
ప్రజలు లెక్క చేయరు అనేది విస్మరించినట్టే.................
నేను కోటీశ్వరున్ని చుట్టాలు నా చుట్టేనంటావా...?
అంటే.... చెరువు నిండా నీటితో ఉన్నప్పుడే పదివేల కప్పలు
చేరుననే సుమతీ శతకం కూడా ఎక్కించుకోనట్టే.........
భూమి కాదు రోజులు కాదు పదవి కాదు సంపద కాదు హితులు కాదు
చుట్టాలు కాదు మరి ఏది నీ కోసం..............?
సుకవిత్వం చదివినప్పుడు పరవశించిన క్షణం నీకోసం. సత్కర్మలు చేసినప్పుడు
అనుభవించిన తృప్తి నీకోసం. విద్యా దానం చేసినప్పుడు
పరిమలించినమనసు నీకోసం. ఇంచైన అహం లేనప్పుడు
ఉద్భవించిన ప్రేమ నీకోసం. లేశమైన గర్వం రానప్పుడు
వరించిన కీర్తి నీకోసం.

**మృదుల తెలుగు అధ్యాపకురాలు**

## నర్సఖేడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### మాజీ ఏయంసి చైర్మన్ భట్టి జగపతి



**మెదక్ ప్రతినిధి నవభూమి–** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని మెదక్ మాజీఏయం సి చైర్మన్ బట్టి జగపతి పిలుపునిచ్చారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సఖేడ్ లో మాజీఏయం సి చైర్మన్ బట్టి జగపతి,బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు చింతల నర్సింలు లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఏయం సి చైర్మన్ బట్టి జగపతి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని కోరారు. రైతులు దళారులను నమ్మవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసీఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, వైస్ చైర్మన్ సూర్యతేజ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, రాజశేఖర్, కార్తీక్,శ్రీహరి, వీరయ్య, సాబేర్,నర్సింలు తదితరులు ఉన్నారు.

## వనవాసి కళ్యాణ పరిషత్ విద్యాలయానికి రెండు క్వింటాల బియ్యం వితరణ



**చర్ల నవంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో స్థానిక వనవాసి కళ్యాణ పరిషత్ విశ్వవిద్యాలయంలో విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థగా రెండు క్వింటాల బియ్యం వితరణ సహృదయులు మృదు స్వభావి సేవాభావం గలవారు కృషితో నాస్తి దుర్భిక్షం అనే సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మే దయా హృదయుడు చిలంచర్ల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం, కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని వారి ధర్మపత్ని అనంతలక్ష్మి కుమారులు కుమార్తెలు చిలంచర్ల కోటేశ్వరరావు సౌభాగ్య అనంత లక్ష్మి సాయి సబిత విజయ లక్ష్మి శివ ప్రసాద్, మనవళ్ళు మనవరాళ్లు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయమునకు రెండు క్వింటాల బియ్యం మును వితరణ గా నిలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా విద్యార్థులకు భోజనము స్వీట్స్ పండ్లు ఏర్పాటు చేశారు. దాతలు గత కొన్ని సంవత్సరాలుగా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం నందు విద్యనభ్యసింస్తున్న ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతి గిరిజన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం కోసం తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారు